క్లుప్తంగా

గోసంగిల సమస్యలను పరిష్కరించాలి



సిరికొండ: దళితుల్లో అత్యంత వెనుకబడిన గోసంగిల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కవితను సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లెల సాయిచరణ్ కోరారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీని బుధవారం ఆయన కలిసి పలు సమస్యలను వివరించారు. గోసంగి కులం పేరుతో బేడ, బుడగ జంగాలు తదితరులు కుల ధృవీకరణ పత్రాలను పొందుతున్నారని, దీని నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగా ఆవిష్కరించిన సంఘం జెండా కండువా గురించి ఎమ్మెల్సీతో పాటు అర్బన్ ఎమ్మెల్యే గణేష్‌గుప్తాకు, జెడ్పీ చైర్మన్ విఠల్‌రావుకు ఆయన వివరించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, కోశాధికారి ధర్మపురి, రాఘవులు, బాలు, నడ్పినర్సయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

వంతెన నిర్మాణ పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని కొండూర్ నుంచి తాళ్లరామడుగు గ్రామానికి వెళ్లే మార్గంలో వాగుపై వంతెన నిర్మాణ పనులను జెడ్పీటీసీ మాలావత్ మాన్‌సింగ్‌నాయక్ బుధవారం ప్రారంభించారు. వంతెన నిర్మాణానికి ఆర్టీసీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రూ. 50 లక్షలు నిధులు మంజూరు చేయించారని జెడ్పీటీసీ తెలిపారు. సర్పంచ్ గాదారి నర్సారెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రూ. 14 లక్షల నిధులు మంజూరు చేశారని సర్పంచ్ పాడెండ్ల రమేష్ బుధవారం తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆయా సంఘాల ప్రతినిధులకు ఎమ్మెల్యే నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, జెడ్పీటీసీ జగన్, ఉపసర్పంచ్ సుమన్, యూత్ అధ్యక్షుడు నర్సయ్య పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

నిజామాబాద్ సిటీ: గంగాస్థాన్ ఫేస్ 2 రామకృష్ణ సేవా సమితి నిజామాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీఏ డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ హాజరై, మాట్లాడారు. నేటితరం యువతకు ఇటువంటి సాంస్కృతిక, నైపుణ్య శిక్షణ విద్యలు అవసరమని, తల్లిదండ్రులు తమ పిల్లల్లో దాగిన నైపుణ్యాలను తెలుసుకునే అవకాశాలు కలిగిందని అన్నారు. అనంతరం శిబిరంలో నేర్చుకున్న యోగా, నీతి కథలు, సంగీతం, నృత్యంను విద్యార్థులు ప్రదర్శించారు. సమితి అధ్యక్షుడు సాయిప్రసాద్, ఉపాధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి ధిరేన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



సుభాష్‌నగర్: రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు పార్టీ యువమోర్చా నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సందగిరి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. నగరశివారులోని బీఎల్ఎన్ గార్డెన్‌లో బుధవారం బీజేవైఎం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని మండలకేంద్రాల్లో బీజేవైఎం సమావేశాలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిరుద్యోగ, రాజకీయ, విద్య, తదితర ఏడు తీర్మానాలను ప్రవేశపెట్టారు. మండలాల్లో పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటుచేసి జిల్లాకు పంపించాలని తెలిపారు. రాష్ట్ర కమిటీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. నాయకులు సుధీరన్, ఆమంద్ విజయ్‌కృష్ణ, మందుల బాలు, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న ఎగ్జిబిషన్



ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన రంగులరాట్నం



పాలిటెక్నిక్ గ్రౌండ్‌లోని ఎగ్జిబిషన్ ముఖద్వారం

నగరంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ నగరవాసులతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలను అలరిస్తోంది. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆట వస్తువులు, దుకాణ సముదాయాలు చిన్నారులను, యువతను ఆకట్టుకుంటున్నాయి.

–సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్





చిన్నారులను కారు, విమానాల్లో తిప్పుతున్న దృశ్యాలు



గాలి బొమ్మలపై ఆడుకుంటున్న పిల్లలు



చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన బోటింగ్



దుకాణ సముదాయాల వద్ద సందర్శకుల సందడి







ఎగ్జిబిషన్‌లో వివిధ వస్తువులను కొనుగోలు చేస్తున్న సందర్శకులు

ఇష్టారీతిన పదోన్నతులు

- అర్హతలు లేకున్నా జవాన్‌లను శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లుగా..
- ఎస్సైలను క్లస్టర్ ఆఫీసర్‌లుగా నియామకం
- కార్పొరేషన్‌లో అధికారుల నిర్వాకం

నిజామాబాద్‌నాగారం: నగర కార్పొరేషన్‌లోని శానిటేషన్ విభాగంలో సిబ్బందికి పదోన్నతులు ఇవ్వడం గందరగోళంగా మారింది. అర్హతలు లేకున్నా జవాన్‌లకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతులు ఇచ్చారు. అలాగే పలువురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లను క్లస్టర్ ఆఫీసర్‌లుగా నియమించారు. ఇలా అడ్డగోలుగా అర్హతలు లేకున్నా పదోన్నతులు ఇవ్వడంతో పెద్దఎత్తున ముడుపులు చేతులు మారాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

అంతా గందరగోళమే..

నగరంలోని ఆరు జోన్‌ల పరిధిలోని ఏడుగురికి ఇటీవల జవాన్ నుంచి శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతులు కల్పించారు. ఈ పోస్టుకు అభ్యర్థులు శానిటేషన్‌కు సంబంధించి హెల్త్ కోర్సు పూర్తి చేసి ఉండాలి. అలాగే ప్రస్తుతం ఆయా జోన్‌లకు ఎస్సై(శానిటరీ ఇన్‌స్పెక్టర్)గా విధులు నిర్వహిస్తున్నవారికి క్లస్టర్ ఆఫీసర్‌గా పదోన్నతులు కల్పించారు. పదోన్నతులు ఇచ్చే సమయంలో అభ్యర్థుల విద్యార్హతలు చూడాలి. కానీ ఇక్కడ విద్యార్హతలు చూడకుండానే పదోన్నతులు కల్పించడంలో అంతర్యమేమిటో అర్థం కావట్లేదు. ఈ విషయమై ఎంహెచ్‌వో సాజిద్‌అలీని వివరణ కోసం ఫోన్ చేయగా మళ్లీ మాట్లాడుతానని చెప్పారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిబంధనల ప్రకారం పదోన్నతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఇళ్ల స్థలాలకు దరఖాస్తుల ఆహ్వానం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్, సింగంపల్లి గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తహసీల్దార్ లత తెలిపారు. ఈమేరకు బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో సర్పంచులు, మండల నాయకులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 31నుంచి జూన్ 3వరకూ అర్హులైన వారి నుంచి దరఖాస్తులు గ్రామపంచాయతీల్లో స్వీకరిస్తామని పేర్కొన్నారు. అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచులు భరత్, కోల గంగాధర్, ఎంపీటీసీ శ్రావణ్, నాయకులు కన్నీరాం, నరేష్ నాయక్, రంగారావు, ఆర్‌ఐ రాజేశ్వర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ లత

యూత్ డిక్లరేషన్‌ను ఇంటింటికీ తీసుకెళ్లాలి

ఖలీల్‌వాడి: యూత్ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తీసుకు వెళ్లాలని డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో నగర అధ్యక్షుడు కేశ వేణు ఆధ్వర్యంలో నగర కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని, దానికి పక్కా ప్రణాళికలో ముందుకు వెళ్లాలని సూచించారు. రాబోయే ఎన్నికలకు సంబంధించి ప్రతి డివిజన్‌లో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జూన్2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. నగరంలో 500 బైక్‌లతో ర్యాలీలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్, ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, రమేష్ బాబు, రామర్తిగోపి, వీక్కీ యాదవ్, విపుల్‌గౌడ్, రాజనరేందర్‌గౌడ్, కార్పొరేటర్ రోహిత్, చంద్రకళ, ఉష, మలైకా బేగం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి

రోడ్డు సమస్యను పరిష్కరించండి

సుభాష్‌నగర్: డొంకేశ్వర్ మండలకేంద్రంలో మెయిన్ రోడ్డులో వీడీసీ ఆధ్వర్యంలో మడిగెలు నిర్మించేందుకు ప్రయత్నించడంతో హైకోర్టు నుంచి స్టే తెచ్చామని, వెంటనే రోడ్డు సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని గ్రామస్తులు బుధవారం కలెక్టరేట్‌కు తరలివచ్చారు. డీపీవో జయసుధను కలిసి సమస్యను వివరించి, వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 50 ఏళ్లుగా 50కుటుంబాలు ఆ రోడ్డు గుండానే వెళ్తున్నామని తెలిపారు. కొన్నిరోజుల నుంచి వీడీసీ సభ్యులు ఆ దారిలో మడిగెలు కడుతున్నామని చెప్పడంతో తాము హైకోర్టు నుంచి స్టే తీసుకొచ్చామని పేర్కొన్నారు. వీడీసీని ప్రశ్నించినందుకు పద్మశాలి, మత్స్యకార, గురడి కాపు సంఘానికి చెందిన కొన్ని తర్పలను బహిష్కరించారని ఆరోపించారు. అధికారులతో సర్వే చేయించి చర్యలు తీసుకుంటామని డీపీవో హామీనిచ్చినట్లు వారు తెలిపారు. మాజీ ఎంపీపీ శమంతసాయిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న డొంకేశ్వర్ గ్రామస్తులు

తెయూ విద్యార్థులకు న్యాయం చేయండి

ఖలీల్‌వాడి: తెలంగాణ యూనివర్సిటీ వీసీని తొలగించి, ఈసీ సభ్యులను ప్రక్షాళన చేసి, యూనివర్సిటీని చక్కదిద్ది విద్యార్థులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్ని రోజులుగా వీసీ అవలంభిస్తున్న విధానాల మూలంగా యూనివర్సిటీ ప్రతిష్ట దిగజారి పోతున్నదన్నారు. తెయూపై జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధులు మౌనం ఎందుకు వహిస్తున్నారో తెలపాలన్నారు. తెయూలో అవినీతి, అక్రమాలపై ప్రభుత్వం, గవర్నర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

జూన్ నెలను పండుగలా జరుపుకుందాం



ఖలీల్‌వాడి: తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకునే రోజు జూన్ నెలను పండుగల జరుపుకుందామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. నగరంలోని ఎల్లమ్మ గుట్టలోని అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ యెండల ప్రదీప్ నివాసానికి బుధవారం ఆమె వెళ్లి, వారి కుటుంబ సభ్యులను కలిసి నాటి ఉద్యమ గుర్తులను గుర్తుచేసుకున్నారు. యెండల కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

బహుజన చైతన్యసభను విజయవంతం చేయాలి

డిచ్‌పల్లి: మండల కేంద్రంలో జూన్ 4న నిర్వహించనున్న బహుజన చైతన్య సభను విజయవంతం చేయాలని బీఎస్పీ రూరల్ ఇన్‌చార్జి కళా శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి గైని గంగాధర్‌తో కలిసి ఆయన చైతన్యసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సభకు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు సిలువమల గణేష్, పోతే ప్రవీణ్ పాల్గొన్నారు.


‘ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్’



నిజామాబాద్‌నాగారం: నగరంలో బుధవారం క్యూరియస్ థైక్వాండో అకాడమి ఆధ్వర్యంలో ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వ్యక్తిత్వ వికాస నిపుణులు, విశ్వతేజస్ వ్యవస్థాపకులు తిరునగరి శ్రీహరి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలను ఏవిధంగా పెంచాలి.. పిల్లలు తల్లిదండ్రులను ఏవిధంగా గౌరవించాలి.. తదితర విషయాలను వివరించారు. అనంతరం మాతృమూర్తుల పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రుల త్యాగంతో కూడిన పాటలకు అనుగుణంగా విద్యార్థులు చేసిన నత్యాలు అలరించాయి. కార్యక్రమంలో మాస్టర్స్ వినోద్ నాయక్ ,నరహరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా విగ్రహ పునఃప్రతిష్ఠాపనోత్సవాలు



ధర్పల్లి: మండల కేంద్రంలోని గంగమ్మ తల్లి ఆలయంలో బుధవారం విగ్రహ పున: ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు, విశేష అలంకరణ నిర్వహించారు. ఎంపీపీ సారిక హనుమంతు రెడ్డి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయంలోని ధ్వజస్తంభా నిర్మాణానికి సుమారు రూ.1.5 లక్షల విరాళాన్ని అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంపీపీ దంపతులను సన్మానించారు.

సంతకాల సేకరణ

ఖలీల్‌వాడి: అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెజ్లర్లకు మద్దతుగా బుధవారం నిజామాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో సంతకాల సేకరణ చేశారు. ఐద్వా అధ్యక్షురాలు అనిత, జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. న్యాయమైన పోరాటాన్ని కొనసాగిస్తున్న రెజ్లర్లపై కేంద్ర ప్రభుత్వం అణచివేత ధోరణితో వ్యవహరిస్తున్నారని, బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌ను పదవి నుంచి తొలగించి అరెస్టు చేయడం లేదన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు కటారి లావణ్య, బొప్పిది అనసూజ, నాయకులు కళావతి తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,150	వెండి (కిలో)	74,500
22 క్యారెట్స్	57,303		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	14	28	క్యాప్సికం	60	80
బెండకాయ	25	40	గాజరుగడ్డ	35	50
బీరకాయ	40	60	పచ్చిమిర్చి	45	70
దొండకాయ	15	30	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	100	130	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	35	50	గోబిగడ్డ	10	20
వంకాయ	40	60	గోబిపువ్వు	20	40
పాలకూర	40	60	బీట్‌రూట్	25	50
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	35	50
కొత్తిమీర	50	70	చిక్కుడుకాయ	50	70
పుదీనా	50	70			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మేమ్ ఫేమస్ 10.30, 01.25 2018(తెలుగు) - 4.20, 10.20 బిచ్చగాడు-2 - 07.25
స్క్రీన్-2	2018(తెలుగు) -01.30,07.30 ది కేరళ స్టోరీ (తెలుగు) 04.30 మేమ్ ఫేమస్ 10.30
స్క్రీన్-3	2018(తెలుగు) 10.30 ది కేరళ స్టోరీ(తెలుగు)-01.35 మేమ్ ఫేమస్ 04.30, 07.20 ఫాస్ట్ ఎక్స్ (తెలుగు- 3డీ) 10.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫాస్ట్ ఎక్స్ (ఇంగ్లీష్- 3డీ) 10.30, 7.10 2018 (తెలుగు) 01.00,10.05 ఫాస్ట్ ఎక్స్ (తెలుగు- 3డీ) 04.10
స్క్రీన్-2	ది లిటిల్ మెర్మెడ్ (ఇంగ్లీష్-3డీ) - 10.25, 07.35 ది కేరళ స్టోరీ (తెలుగు) 01.20 బిచ్చగాడు2 - 4.20 ఫాస్ట్ ఎక్స్ (తెలుగు- 3డీ) 10.30
స్క్రీన్-3	జేత్ర 11.05 మళ్లీ పెళ్లి 01.40,07.40 మేమ్ ఫేమస్ 04.30,10.30
స్క్రీన్-4	ది కేరళ స్టోరీ (తెలుగు) 10.35, మెంటో(తెలుగు) 01.35,10.00 గ్రే ది స్పై హూ(తెలుగు) 04.10 2018(తెలుగు) 06.50 మెన్టూ(తెలుగు) 10.00
దేవి	బిచ్చగాడు2
నటరాజ్	మళ్లీ పెళ్లి
లలితామహల్	మేమ్ ఫేమస్
విజయ్	2018(తెలుగు)

సంక్షిప్తం

ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 49 మంది ఎంపిక

నిజామాబాద్‌అర్బన్: నిశిత డిగ్రీ కళాశాలలో బుధవారం కామర్స్, అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 250 మంది విద్యార్థులు పాల్గొనగా.. 49మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన వారిని కళాశాల డైరెక్టర్ రాజు అభినందించారు. అలాగే ఫైనల్ ఇయర్ విద్యార్థులు గెట్ టూగెదర్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు పాటలు పాడుతు, నృత్యాలు చేశారు.

రాష్ట్రస్థాయి టోర్నీకి తరలిన క్రీడాకారులు

నిజామాబాద్‌నాగారం: ఈనెల 31, జూన్ 1న సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి అండర్ 18 బాలుర టోర్నమెంట్‌కు జిల్లా క్రీడాకారులు బుధవారం బయలుదేరారు. ఈసందర్భంగా క్రీడాకారులకు రగ్బీ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ రేంజర్ల నరేష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఈర్ల రాజ్ గణేష్, జనరల్ సెక్రటరీ పల్లెకాడి అబ్బన్న అభినందనలు తెలిపారు.

రెజ్లర్ల అరెస్ట్ సరికాదు

ఖలీల్‌వాడి: దేశానికి పథకాలు తీసుకువచ్చిన రెజ్లర్లను అరెస్ట్ చేయడం సరైనది కాదని కాంగ్రెస్ నాయకులు, మాజీ మేయర్ సంజయ్‌ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ బ్రిజ్‌భూషణ్‌కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బ్రిజ్ భూషణ్‌పై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బహుజన లెఫ్ట్ పార్టీ- బీఎల్‌పీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ ఒక ప్రకటనలో కోరారు.

ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు సరికావు

ఖలీల్‌వాడి: ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి పోటీగా నిలబడితే మైసమ్మ తల్లి ముందు పొట్టేలు నిలబడినట్లని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు సరైనవి కావని తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ నేతలు తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని, మళ్లీ తెలంగాణ ప్రజలు మోసపోయ్యే పరిస్థితి లేదన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

నిజామాబాద్‌నాగారం: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్- రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నాందేవ్‌వాడలో అసోసియేషన్ భవన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, పీఆర్సీ కమిటీ కాలపరిమితి ముగిసిందని కొత్త పీఆర్సీని ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్, కోశాధికారి నారాయణ, జిల్లా నాయకులు, జార్జ్ ప్రసాదరావు, రాధా కిషన్, సుదర్శన్ రాజ్, ముత్తారం నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అసోసియేషన్ ప్రతినిధులు